## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మనతెలంగాణ/** హైదరాబాద్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జీ, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాపిరెడ్డి అన్నారు. జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పబ్లిక్‌గార్డెన్స్‌లో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రకృతి, పచ్చదనం ఎంతగానో తోడపడతాయని, ఇప్పుడున్న వాయు, శబ్ద కాలుష్య నివారణకు పెద్ద ఎత్తున్న మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుశ, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుశేఖర్, వాహేద్ అలీఖాన్, ఉద్యానవన శాఖ డిడిఓ రాధాకృష్ణ, ఎస్ఐ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 1 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం

పిసిబి సభ్య కార్యదర్శి నీతూ ప్రసాద్

**మనతెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) సభ్య కార్యదర్శి నీతూ ప్రసాద్ కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ 'ఒకే ఒక భూమి' దానిని పరిరక్షించుకుందామని నినాదంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవడానికి రాష్ట్రంలో 33 జిల్లా కేంద్రాలలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పిసిబి కార్యాలయాలు లేని జిల్లాలలో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించు కోవడానికి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రాలలో గ్రీన్ ర్యాలీలు, జులై 1 నుంచి అమలులోకి వచ్చే సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాజ్ఞలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా జూన్ 6 సోమవారం ప్రభుత్వ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విభాగం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని సనత్ నగర్‌లోని పిసిబి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొంటారని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## విద్యాశాఖ కార్యదర్శిని కలిసిన టిప్స్ కన్వీనర్

**మనతెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వాకాటి కరుణను తెలంగాణ పరిరక్షణ విద్య పరిరక్షణ సమితి(టిప్స్) కన్వీనర్ ఎం. రామకృష్ణ గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్‌లు శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలు కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ జాబితాను ప్రభుత్వానికి వచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## మైనర్ బాలిక గ్యాంగ్‌రేప్ ఘటనపై సిబిఐ విచారణ జరిపించాలి

సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ లేఖ

**మన తెలంగాణ**/హైదరాబాద్ : హైదరాబాద్‌లో మైనర్ బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్ ఘటనపై సిబిఐ విచారణ జరిపించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. బాలికపై అత్యాచార ఘటనపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టిన బండి సంజయ్.. నిందితులను తప్పించడానికి పోలీసు శాఖ కేసును పక్కదోవ పట్టిస్తోందని లేఖలో ఆరోపించారు. బాలికపై అత్యాచారం కేసులో ఎలాంటి అనుమానాలకు తావు ఇవ్వకుండా, నిందితులకు అండగా లేమనే అపవాదును తొలగించుకోవాలన్నారు. ఈ ఘటనలో ఎంఐఎం నేతల కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని ఆరోపించారు. పలుకుబడిన వారి కుటుంబసభ్యుల ప్రమేయం ఉన్న ఘటనలో పోలీసులు నిష్పాక్షికంగా ఎలా దర్యాప్తు చేయగలరని ప్రశ్నించారు. బాలికపై అత్యాచారం కేసులో సిబిఐతో విచారణ జరిపించకపోతే న్యాయపోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలోని శాంతిభద్రతల సమస్యపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని బండి సంజయ్ లేఖలో సిఎం కెసిఆర్‌ను కోరారు.


తెలంగాణ ప్రభుత్వము
వనపర్తి పురపాలక సంఘ కార్యాలయం, వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి జిల్లా (టిఎస్)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు ప్రకటన
వివిధ నిధుల క్రింద 02 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై టెండరు కోరబడుతున్నవి. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ : 04.06.2022న ఉ.10.30 గం.కు, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ : 07.06.2022న సా.04.00 గం.ల వరకు, తదుపరి వివరముల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. బిడ్లు కోరుతున్న అధికారి : కమీషనర్, వనపర్తి మున్సిపాలిటీ, తెలంగాణ రాష్ట్రం, ఫోన్ :9849905923, 7093226007.
సం/- కమీషనర్, వనపర్తి మున్సిపాలిటీ
DIPR RO No.2703-PP/CL/Advt/1/2022-23, Dt. 04.06.2022

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.05/SE/TS/R&B/MBNR/2022-23 తేదీ : 02.06.2022
పని పేరు : జోగులాంబ గద్వాల్ జిల్లాలో 1 (ఒకటి) పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై ఆన్‌లైన్ టెండర్లు కోరుతున్నారు. 1వ పిలుపు. టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in నుండి 07.06.2022న మ.3.00 గం.ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణ కొరకు ఆఖరి తేదీ : 22.06.2022న మ.3.30 గం.ల వరకు, తదుపరి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.inవద్ద చూడవచ్చును.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, (ర & భ) సర్కిల్, మహబూబ్‌నగర్
DIPR RO No.632-DP/CL/Advt/1/2022-23, Dt. 04.06.2022

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నం. 6/ఎస్ఇ/2022-23, తేదీ: 02.06.2022
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఖమ్మం సర్కిల్‌లో ఒక (1) రోడ్డు పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండరు కోరబడుతున్నవి. కాగోరు బిడ్డర్లు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణ ఆఖరి తేదీ: 13.06.2022న మ. 03.30 గంటల వరకు లేదా ఆలోగా. తదుపరి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- పర్యవేక్షక ఇంజనీర్ (ర&భ), ఖమ్మం సర్కిల్, ఖమ్మం
DIPR RO NO. 640-DP/CL/Advt/1/2022-23, Dt: 04.06.2022

తెలంగాణ ప్రభుత్వము
వైద్య & ఆరోగ్య శాఖ
టెండరు ప్రకటన
Rc.No.S1/S2/SFS/3339/2022 తేది : 01.06.2022
వరంగల్, M.G.M. హాస్పిటల్ కొరకు ఔషధాలు మరియు మందులు, సర్జికల్ & ఉత్పత్తులు, ల్యాబ్ కెమికల్స్ & రీఏజెంట్స్ మరియు SFS (స్పేషరీ) సరఫరా కొరకు ఆసక్తి గల పేరొందిన ఏజెన్సీల నుండి సీలు వేసిన టెండర్లు కోరడమైనది. టెండరు రకములు : ఔషధాలు మరియు మందులు, సర్జికల్ & ఉత్పత్తులు, ల్యాబ్ కెమికల్స్ & రీఏజెంట్స్ మరియు SFS (స్పేషరీ). టెండరు దరఖాస్తు ఫారముల అమ్మకపు తేది : 06.06.2022 నుండి 10.06.2022న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు, అన్ని పని దినములలో. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది : 18.06.2022న సా.4.00 గం.ల వరకు. టెండర్లు తెరువు తేది : 21.06.2022న మ.12.00 గం.లకు.
సం/- సూపరింటెండెంట్, M.G.M. హాస్పిటల్, వరంగల్
DIPR Ro No.633-DP/CL/ADVT/1/2022-23, Dt: 04.06.2022

తెలంగాణ ప్రభుత్వము
వైరా పురపాలక సంఘం, ఖమ్మం జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No. E/Wyra/174/పట్టణ ప్రగతి నిధులు, తేది: 05.06.2022
పనుల సంఖ్య: 01. పని యొక్క పూర్తి విలువ: రూ. 30.00 లక్షలు. బిడ్డు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది & సమయం: 05.06.2022న ఉ. 11.00 గంటలకు. బిడ్డు డాక్యుమెంట్ల ముగింపు తేది & సమయం: 07.06.2022న సా. 05.00 గంటలకు. ఏదేని వివరాలకు కొరకు 7995075401పై సంప్రదించగలరు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా www.eprocuement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- కమీషనరు, మున్సిపాలిటీ-వైరా
DIPR RO NO. 2725-PP/CL/ADVT/1/2022-23, Dt: 04.06.2022


# పంట మార్పిడిపై దృష్టి పెట్టాలి

- రాష్ట్రం ఏర్పడ్డాకనే రైతులకు మంచిరోజులొచ్చాయి
- ఆధునిక పద్ధతులు, మెళుకువలు పాటిస్తే అధిక దిగుబడులు
- మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు పండిస్తే రైతన్న రాజు అవుతాడు : మంత్రి నిరంజన్ రెడ్డి
- చెప్పడం మా వంతు, అమలు చేయడం రైతు వంతు : స్పీకర్ పోచారం

**మన తెలంగాణ**/బాన్సువాడ: తెలంగాణ ఏర్పడ్డాక రైతులకు మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవవర్చుకోవాలని మంత్రి సూచించారు. శనివారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్‌పల్లి పరిధిలోని విత్తనోత్పత్తి క్షేత్రంలో రూ.4.85కోట్లతో నిర్మించిన కర్మాగారం, గిడ్డంగుల సముదాయాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు మారాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను పండించాలని, అన్నిరకాల పంటలను పండిస్తేనే రైతన్నలకు మేలు కలుగుతుందన్నారు. పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలపై రైతన్నలు దృష్టి సారించాలని, ఆధునిక మెళుకువలు పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయన్నారు. వివిధ దేశాల్లో ప్రభుత్వం చెప్పిన విధంగా రైతాంగం పంటలు పండిస్తారని, దీంతో మార్కెట్‌లో ఆ పంటలకు ఎంతో డిమాండ్ ఉంటుందన్నారు. తెలంగాణలో రైతాంగం పండించిన పంటలపై కేంద్ర ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోవడం, కొనుగోలు చేయకపోవడంతోనే రైతాంగం నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం, అమిత్ షాపై మంత్రి నిప్పులు చెరిగారు. చేతగాంతనంతో ధాన్యం కొనలేమంటూ కేంద్రం చేతులెత్తేసిందని, శాస్త్రవేత్తల పరిశోధనలను కేంద్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఏడాదికి రెండు సార్లు కేంద్రమే భూసార పరీక్షలు నిర్వహించాలనే విషయాన్ని కూడా కేంద్ర విస్మరించిందన్నారు. సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి అని, రైతుబిడ్డ కావడంతో రైతుల బాధలు తెలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశారన్నారు.

రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలుకు ముందుకు వచ్చారని, రైతాంగం నష్టపోకుండా చూడటమే లక్ష్యంగా కెసిఆర్ పనిచేస్తారన్నారు. ఆయిల్ పాంతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఆయిల్ పాం సేద్యానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఆధునిక పద్ధతులు పాటిస్తే మేలు : స్పీకర్ పోచారం

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తే మేలు కలుగుతుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు ఆలోచన చేయాలన్నారు. రైతులు కష్టపడి పండిస్తున్నా సరైన ఆదాయం లేదన్నారు. ఆధునీక పద్ధతులతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. 2018లో ప్రయోగాత్మకంగా బొప్పాస్‌పల్లి క్షేత్రంలో ఆయిల్ పాం మొక్కలను నాటించామని, 4 సంవత్సరాల్లో ఆయిల్ పాం గెలలు వచ్చాయన్నారు. ఈ పంటను అంతర పంటగా పండించవచ్చన్నారు. మన దేశం ఏటా లక్ష కోట్ల రూపాయలు పామాయిల్ దిగుమతి చేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో ఆయిల్ పాం సాగుకు అనుకూలమైన ప్రాంతాలున్నాయన్నారు. రూ.300 విలువైన మొక్కకు ప్రభుత్వం రూ.20కే సబ్సిడితో ఇస్తుందన్నారు. కార్యక్రమంలో జుక్కల్ శాసన సభ్యుడు హన్మంత్ షిండే, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## చౌడమ్మకొండూరులో ఆధ్యాత్మిక శోభ

- లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం
- ఎంఎల్‌సి కవిత దంపతుల ప్రత్యేక పూజలు
- పాల్గొన్న ఎంఎల్‌ఎలు జీవన్ రెడ్డి, గణేష్ బిగాల

**మన తెలంగాణ**/ఆర్మూర్/బోధన్: నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం చౌడమ్మకొండూరు గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామంలో అడుగడుగునా ఆధ్యాత్మిక శోభ విరాజిల్లుతోంది. ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అనిల్‌కుమార్ దంపతులు తమ ఇలవేల్పు రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనర్సింహస్వామి ఆలయ నిర్మాణం చేసి, శనివారం శిలామయ, లోహమయ మూర్తి, ధ్వజస్తంభ, యంత్ర ప్రతిష్ఠాపన, మహాకుంభాభిషేకం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో చౌడమ్మకొండూరు గ్రామం ఆధ్యాత్మికతకు నెలవుగా మారింది. కార్యక్రమంలో ఎంఎల్‌ఎలు జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా తోపాటు స్థానిక నేతలు పూజల్లో పాల్గొన్నారు. ఈనెల 9వ తేదీవరకు మహాధార్మిక క్రతువులు లక్ష్మీ నరసింహ ఉపాసకులు వేదాల భార్గవ నరసింహస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. ఐదు రోజులపాటు సుమారు 45 మంది వేద పండితులు, ఆగమ పండితులు, నరసింహ ఉపాసన దీక్షాపరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. నూతన ఆలయ జీర్ణోద్ధారణతో పునఃప్రతిష్ఠాపన పనులతో చౌడమ్మకొండూరు గ్రామం ఎటుచూసినా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. ఆలయ సమీపంలోని భీమన్నగుడి, అయిదు చేతుల పోచమ్మ గుడి, చౌడమ్మ ఆలయం, శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, నవగ్రహ ఆలయం ఇలా ఆలయాలన్నీ కొత్త కళను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమాలకు పెద్దఎత్తున భక్తులు రావడంతో భారీగా ఏర్పాట్లు చేశారు. యాగశాలలు, హోమ శాలల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేశారు. భక్తులకు భోజనాల కోసం ప్రత్యేక వసతులతో ఎటు చూసినా భక్తజనంతో అలరించింది. ఐదు రోజుల కార్యక్రమాల కోసం చేసిన భారీ ఏర్పాట్లు ఆకట్టుకుంటున్నాయి. సేవా కార్యక్రమాల కోసం మహిళా వాలంటీర్లు సైతం తమ సేవలందించారు. ఈ మహోత్సవంలో రాష్ట్రస్థాయిలో మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, కీలక నేతలు ఈ వేడుకల్లో పాల్గొనే అవకాశముండడంతో భారీ ఏర్పాట్లు చేశారు.

## నిధుల విడుదలకు కేంద్రంపై వత్తిడి పెంచండి

15వ ఆర్థిక సంఘం బకాయిలపై సర్పంచ్‌ల ఆగ్రహం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసిన తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులు

**మనతెలంగాణ/** హైదరాబాద్ : 15వ ఆర్థిక సంఘం బకాయిలపై సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు చెల్లించేలా విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులు కోరారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లిని వారు కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకవైపు ఉపాధి హామీ నిధులను, మరోవైపు 15వ ఆర్థిక సంఘం నిధులను కొద్ది నెలలుగా కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. దీంతో స్థానిక సంస్థల అభివృద్ధి కుంటుపడుతుంది. ఇంకోవైపు చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆ నిధులు వచ్చేలా కేంద్రం పై వత్తిడి తేవాలని కోరినట్లు వెల్లడించారు. ఉపాధి హామీలో మెటీరియల్ కంపోనెంట్, లేబర్ కాంపోనెంట్ ఆగిపోయాయి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 15వ ఆర్థిక సంఘం నిధులకు సమానంగా రాష్ట్రం స్థానిక సంస్థలకు నిధులు ఇస్తున్నది. కేంద్రం నిధులు నిలిపిన ఈ దశలోనూ రాష్ట్రం నిధులు ఇస్తూనే ఉందన్నారు. ఈ ఏడాది మే వరకు రాష్ట్రం నిధులు ఇచ్చినట్లు వారు వివరించారు. రాష్ట్రంపై కేంద్రం వివక్షపై వారు మండిపడ్డారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్య, బూడిద రామ్‌రెడ్డి, ఉదయశ్రీ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఐరన్ లెగ్గు కావాలా.. గోల్డెన్ లెగ్గా?

- కాంగ్రెస్ నాయకుల వల్లే కొడంగల్ వెనుకబాటు
- మత పిచోళ్ళలను ప్రజలు నమ్మొద్దు
- కొడంగల్‌కు ఆహార శుద్ధి పరిశ్రమ
- పిఎన్‌ఆర్ నాయకత్వంలో కొడంగల్ అభివృద్ధి : మంత్రి కెటిఆర్

**మన తెలంగాణ**/కొడంగల్/కొడంగల్ రూరల్: టిడిపిలో ఉండి చంద్రబాబును సాగనంపిందు.. ఇప్పుడేమో కాంగ్రెస్ పార్టీని నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్న రేవంత్‌రెడ్డిది ఐరన్‌లెగ్ అని, వెనుకబడిన కొడంగల్ ప్రాంతాన్ని నేడు అన్నిరంగాల్లో అభివృద్ధిపథంలో దుసుకుపోయేలా చేసిన ఎంఎల్‌ఎ పట్నం నరేందర్‌రెడ్డిది గోల్డెన్ లెగ్ అని మంత్రి కెటిఆర్ అన్నారు. కొడంగల్ ప్రజలే ఐరన్ లెగ్గు కావాలో.. గోల్డెన్ లెగ్గు కావాలో తెల్చుకోవాలన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా కోస్గి మున్సిపాలిటిలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గతంలోని కాంగ్రెస్ నాయకుల అసమర్ధ పాలనవల్లే కొడంగల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. 9ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలు పట్టలేదని.. కేవలం బ్లాక్‌మెయిల్ దందాలు, భూ కబ్జాలపైనే దృష్టిపెట్టాడని కెటిఆర్ విమర్శించారు. అస్తమానం పెద్దోళ్ళను తిట్టినంత మాత్రనా పెద్దోడు కారని కెటిఆర్ హితవు పలికారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్, మంత్రులపై నోరు పారేసుకోవడం మానుకోవాలన్నారు. ఇక్కడి ప్రజలు తంతే మల్కాజిగిరిలోపడ్డ రేవంత్‌రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని, అక్కడి ప్రజలు కూడా సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కులాలు, మతాలతో రాజకీయం చేసే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి నాయకత్వంలోనే కొడంగల్ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు త్వరలో కొడంగల్‌లో ఆహార శుద్ధి పరిశ్రమను ఏర్పాటు చేస్తామని కెటిఆర్ హామీ ఇచ్చారు. సిరిసిల్లా మాదిరిగానే కొడంగల్‌ను కూడా అభివృద్ధి చేస్తామని, తెలంగాణ ఏర్పడ్డాక కేవలం కొడంగల్ నియోజకవర్గానికే బస్ డిపో, బంజార భవన్ మంజూరైందని గుర్తుచేశారు. ఇది కేవలం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కృషి, పట్టుదలతోనే సాధ్యమైందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎంఎల్‌ఎలు రామ్మోహన్ రెడ్డి, ఎస్‌ఆర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్‌రెడ్డి, ఎంఎల్‌సి బండ ప్రకాష్, నారాయణపేట కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.

## లక్డీకాపూల్ వాసవి కేంద్రంలో నేడు కోలేటి దామోదర్ 60వ బర్త్‌డే వేడుకలు

**మన తెలంగాణ**/సిటీ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ 60వ బర్త్‌డే వేడుకలు లక్డీకాపూల్‌లోని వాసవీ కళ్యాణ మండపం, వాసవీ సేవా కేంద్రంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఘనంగా నిర్వహించనున్నారు. ఎంఎల్‌సి బొగ్గారపు దయానంద్ గుప్తా నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ఆర్యవైశ్య సేవా సంస్థలు, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిర్వహించనున్న ఈ జన్మదినోత్సవ వేడుకతోపాటు పలు సేవా కార్యక్రమాల ఏర్పాటు చేశారు. ఈ జన్మ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హోం మంత్రి మహమూద్ అలీ, గౌరవ అతిథులుగా మంత్రులు తలసాని, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బిగాల, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఛైర్మన్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బొల్లం సంపత్ కుమార్, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మోరంశెట్టి రాములు, టిటిడి బోర్డు మెంబర్ విజయారెడ్డిలు హాజరుకానున్నారు. కోలేటి దామోదర్ జన్మదినోత్సవ వేడుకల్లో మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం, వాసవీ సేవా కేంద్రం ప్రతినిధులు కోరారు.

## కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా శ్వేతా మహంతి

**మనతెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా శ్వేతామహంతి నియమిస్తూ సిఎస్ సోమేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. విదేశీ విద్యను చదవడానికి అమెరికా వెళ్లి... తిరిగొచ్చిన శ్వేతా మహింతి పోస్టింగ్ ఇచ్చారు. కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వరిస్తున్న ఎస్ఎఎం రిజ్వీని రిలీవ్ చేశారు.


ఫారం-ఎ
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తులకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్ 2016 లోని రెగ్యులేషన్ 6 క్రింద)
మెస్సర్స్ మధుకాన్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క రుణదాతలకు హెచ్చరిక

| | సంబంధిత వివరములు | |
|---|---|---|
| 1 | కార్పొరేట్ డెటార్ యొక్క పేరు | మెస్సర్స్ మధుకాన్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ |
| 2 | కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేషన్ అయిన తేది | 15.03.1990 |
| 3 | కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేటెడ్ అయిన/ నమోదైన అథారిటీ | ROC - హైదరాబాద్ |
| 4 | కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ రుణ పరిమితి గుర్తింపు నెం. | (CIN) L74210TG1990PLC011114 |
| 5 | కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయము మరియు ప్రధాన కార్యాలయము (ఏదైనా ఉంటే) చిరునామా | ఇం.నెం.1-7-70, జూబ్లీపుర, ఖమ్మం, తెలంగాణ - 507003, ఇండియా. |
| 6 | కార్పొరేట్ డెటార్ యొక్క దివాలా ప్రారంభ తేది | 02.06.2022 (ఉత్తర్వు అందుకున్న తేది) |
| 7 | దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది సుమారుగా | 29.11.2022 |
| 8 | మధ్యంతర తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా తీర్మాన నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నం. | వేణుగోపాల్ కస్పా IBBI/IPA-001/IP/P-01661/2019-2020/12580 |
| 9 | బోర్డు వద్ద నమోదైన విధముగా మధ్యంతర, తీర్మాన నిపుణుల చిరునామా మరియు ఇ-మెయిల్ | ప్లాట్ నెం.201, వంశీనివాస్, కెపిహెచ్‌బి ఫేజ్-6, మలేషియన్ టౌన్ షిప్ ప్రక్కన, కూకట్‌పల్లి, హైదరాబాద్- 500072. ఇ-మెయిల్ ఐడి : kaspavenugopal@gmail.com ఫోన్ నెం.+91 9676444138. |
| 10 | మధ్యంతర తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా మరియు ఇ-మెయిల్ | గ్లోబల్ ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.717, జర్నలిస్టు కాలనీ, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్- 500034. ఇ-మెయిల్ ఐడి : madhuconprojectscirp@gmail.com ఫోన్ నెం.+91 9676444138. |
| 11 | క్లెయిమ్‌లు దాఖలు చేయుటకు ఆఖరి తేది | 16.06.2022 |
| 12 | మధ్యంతర తీర్మాన నిపుణుల ద్వారా సెక్షన్ 21 సబ్‌సెక్షన్ (6ఎ)లోని క్లాజ్ (బి) క్రింద సేకరించిన క్రెడిటార్ల వర్గీకరణ. | వర్తించదు. |
| 13 | తీర్మాన నిపుణులుగా గుర్తించుటకు ఒక్కో తరగతిలోని క్రెడిటార్ల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వారు (ఒక్కొక్క తరగతికి మూడు పేర్లు) | వర్తించదు. |
| 14 | ఎ. సంబంధిత ఫారములు మరియు బి. అధీకృత ప్రతినిధులుగా లభ్యమగు వివరములు | వెబ్‌సైట్ : www.ibbi.gov.in/downloadform.html వర్తించదు. |

ఈ నోటీసు ద్వారా తెలియజేయునదేమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ వారు మెస్సర్స్ మధుకాన్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ దివాలా తీర్మాన ప్రక్రియను తేది : 30.05.2022న ప్రారంభమైనట్లు ఉత్తర్వు జారీ చేసినారు (02.06.2022న ఉత్తర్వు లభ్యమగును).
కావున మెస్సర్స్ మధుకాన్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్‌ను కోరడమేమనగా మధ్యంతర తీర్మాన నిపుణుల చిరునామా అనగా పైన తెలిపిన ఎంట్రీ నెం. 10లోని చిరునామాకు 16.06.2022లోగా తగిన నిరూపణలతో వారి క్లెయిమ్‌లను దాఖలు చేయుమని కోరడమైనది.
ఆర్థిక రుణదాతలు వారి క్లెయిములను తగిన ఆధారములతో ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర రుణదాతలు తగిన ఆధారములతో వారి ఫిర్యాదులను వ్యక్తిగతముగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో కూడా దాఖలు చేయవచ్చును.
తప్పుడు సమాచారం లేదా క్లెయిము యొక్క తప్పుదోవ పట్టించే రుజువులు దాఖలు చేసిన చేసినట్లయితే జరిమానాలతో శిక్షార్హులు.
తేది : 05.06.2022 సం/- వేణుగోపాల్ కస్పా
ప్రదేశం : హైదరాబాద్ మధ్యంతర తీర్మాన నిపుణులు


## టిఎస్ ఆర్‌టిసి కార్గో, పార్శిల్ సేవలు విస్తరింపు

- వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు ఆర్‌టిసి సంస్కరణలు
- పార్శిల్స్ పికప్ కౌంటర్ల దూరాన్ని తగ్గించే ప్రయత్నం
- ఈ నెల 6నుంచి ఈ సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు
- చైర్మన్, వైస్ చైర్మన్ వెల్లడి

**మనతెలంగాణ**/హైదరాబాద్ : ప్రజా రవాణా రంగంలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఆర్‌టిసి సంస్థ కార్గో, పార్శిల్ సేవలతో వినియోగదారులకు మరింత చేరువయ్యింది. ఈ సేవలను వినియోగదారులను మరింత చేరువ చేసే దిశగా టిఎస్ ఆర్‌టిసి వ్యూహారచన చేస్తోంది. సంస్థకు ఆర్థిక వనరుగా మారిన ఈ సేవలను మరింత విస్తరించే ఆలోచనతో ఆర్‌టిసి అడుగు ముందుకేస్తోంది. ఈ క్రమంలో పార్శిల్స్ పికప్ కౌంటర్ల దూరాన్ని తగ్గిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు కార్యాచరణ రూపొందించింది. ఈ సేవలు ఈ నెల 6నుంచి ప్రారంభం కానున్నట్లు సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే, వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్, ఐపిఎస్‌లు వెల్లడించారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన పార్శిల్స్‌ను ఎంజిబిఎస్ లేదా జెబిఎస్ నుంచి పికప్ చేసుకొని వినియోగదారుల సమీప కౌంటర్ల వరకు పార్సిల్స్‌ను ఆర్‌టిసి చేర్చుతుంది. సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినందుకు 10కేజీలలోపు పార్శిల్‌కు రూ.30లు, 10కేజీలపైన ఉన్న పార్శిల్‌కు రూ.50 వసూలు చేయనున్నట్టు చైర్మన్, ఎండిలు తెలిపారు.

### గ్రేటర్ పరిధిలో 25 స్థలాల గుర్తింపు

వినియోగదారుల చెంతవరకు ఈ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి గ్రేటర్ హైదరాబాద్ రీజియన్ పరిధిలో 25 స్థలాలను గుర్తించినట్లు, ఈ కౌంటర్లు సోమవారం నుంచి పని చేయనున్నట్టు వారు పేర్కొన్నారు. రైతుబజార్, హెచ్‌సియూ, కోఠి, ఆటోనగర్, హయతనగర్, కాచిగూడ, సిబిఎస్, ముషీరాబాద్, ఉప్పల్ క్రాస్‌రోడ్, ఉప్పల్ బస్టాండ్‌తో పాటు సికింద్రాబాద్ రీజయన్‌లో పటాన్‌చెరు, కూకట్‌పల్లి, చెర్లపల్లి, మేడిపల్లి, హకీంపేట, కుషాయిగూడ, మేడ్చల్, జెబిఎస్, జీడిమెట్ల, రాణిగంజ్, మానిక్‌చంద్ పాయింట్, జగద్గిరిగుట్ట, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి హౌజింగ్‌బోర్డు, కెపిహెచ్‌బి ఏసి బస్టాప్ కౌంటర్లలో ఈ సేవలు అందుబాటులోకి రానున్నట్టు వారు తెలిపారు. ప్రస్తుతం వివిధ జిల్లాలో ఆర్‌టిసి, అధీకృత ఏజెంట్లు బుక్ చేస్తున్న గ్రేటర్ హైదరాబాద్ పార్శిల్స్ ఎంజిబిఎస్, జెబిఎస్ వద్ద డంప్ అయ్యేవి. ఈ పార్శిల్‌ను తీసుకోవడానికి వినియోగదారులు ఇబ్బందులు పడేవారు. ఈ ఇబ్బందులను అధిగమించడానికి ఆర్‌టిసి బుకింగ్ కౌంటర్లను వినియోగదారులకు అందుబాటులో ఉంచామని ఆర్‌టిసి చైర్మన్, వైస్‌చైర్మన్‌లు తెలిపారు. వివిధ కౌంటర్లలో బుక్ చేసిన పార్శిళ్లను 19 కార్గో బస్సుల ద్వారా సేకరించి ఎంజిబిఎస్, జెబిఎస్‌లకు రవాణా చేయనున్నట్టు వారు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఆయా జిల్లాలకు పంపించే పార్శిల్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు లేదని వారు తెలిపారు. వినియోగదారుల చెంత డెలివరీ పాయింట్లను తీసుకురావడంతో ఒకింత వారికి సౌలభ్యంగా ఉంటుందని, ఈ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలకు టిఎస్ ఆర్‌టిసి కాల్ సెంటర్ 040 23450033, 04069440000 నెంబర్‌లలో సంప్రదించాలని వారు తెలిపారు.